**కథ**

# మారుతున్న కాలం

◆ కనకదుర్గ ◆

## "మాధవి కాల్చుకుని చనిపోయింది."

## "ఎందుకు?"

## "ఎందుకేమిటి, తిండెక్కువయి...

హాయిగా సంపాదించి పెట్టే భర్త బోలెడంత ఆస్తి, రత్నాల్లాంటి పిల్లలు, ఇవన్నీ వదులుకొని చచ్చిందంటే దానికి పిచ్చే ఉండి ఉంటుంది."

"అంతే, అంతే" అన్నారందరూ.

మాధవి చనిపోయినందుకు కనీసం తల్లిదండ్రలు కూడా సానుభూతి చూపలేదు, కారణం అసలే బాధ్యతలతో తల మునకలవుతున్న తమ కుటుంబం మీద కూతురి పిల్లలు భారమవుతారని, కానీ మాధవి చావుకి కుమిలి కుమిలి ఏడ్చింద మాధవి చెల్లెలు సుమిత్ర.

మాధవి పరంధామయ్యగారి ముగ్గురు సంతానంలో మొదటి అమ్మాయి. టెన్త్ ఫస్ట్ క్లాసులో పాసయ్యింది. చదువు ఆపేయమన్నారు. ఇంట్లోని వారు. కానీ చదువు మీద ఇష్టం చంపుకోలేక ఇంట్లో వాళ్ళని వొప్పించి, ట్యూషన్‌లు చెప్పడం మొదలు పెట్టి, చదువు కొనసాగించి బి.కాం. పాసయ్యింది. ఇంకా పై చదువులు చదవాలని, ఉద్యోగం చేయాలని, అందమైన, ప్రశాంత జీవితం గడపాలని కలలు కంటూ ఉండేది.

కానీ, ఇంతలోనే పెళ్ళి సంబంధం కుదరడం. "ఇప్పుడే వద్దు" అనే సమయం కూడా లేకుండా, పెళ్ళి జరిపించేసారు. మాధవి "ఇది నా జీవితం, నన్ను నిర్ణయించుకోనివ్వండి" అనే లోపల అన్నీ జరిగిపోయాయి.

మాధవి భర్త బ్యాంక్ ఆఫీసర్. అతనికి ఇద్దరు అక్కలు. ఒకరికి పుట్టుక నుండి మతి స్థిమితం లేదు. ఇంకొకరికి మధ్యలో బ్రెయిన్ ఫీవర్ వచ్చి మతి చెడింది.

భర్తతో మనసు విప్పి మాట్లాడాలని, తన ఆశలు, ఆశయాలు, ఆలోచనలు అన్నీ పంచుకోవాలనుకుంది. కానీ ఏదీ జరుగలేదు. పెళ్ళయిన నెలకే ప్రెగ్నెన్సీ, వీక్‌గా వుండడం వల్ల డాక్టర్ పాలు, పండ్లు, మందులు తీసుకోమని సలహా ఇచ్చింది.

మాధవి అత్తగారికి తన పుట్టింటి వేపు పిల్లని కాదని మాధవిని చేసుకున్నందుకు, కోడలిని కాపురానికి వచ్చినప్పటి నుండి సాధిస్తూ వుంటుంది. "మా రోజుల్లో ఇవన్నీ ఎరగం తల్లీ, ఈ సుకుమారాలు, లేనిపోని ఖర్చులూ" అని సూటిపోటి మాటలనేది. వీటికి తోడు ఇద్దరి ఆడపడుచుల గొడవలు తెల్లవారిందగ్గరి నుండి.

మాధవికి పిచ్చెక్కినట్లుగా వుండేది. ఎవ్వరితో ఏమీ చెప్పుకోవడానికి లేదు. పెళ్ళికి ముందు అసలు తీరికే వుండేది కాదు. పొద్దుటే లేచి కాలేజికి వెళ్ళడం, సాయంత్రం ట్యూషన్‌లు చెప్పడం, రాత్రి చదువుకోవడం, ఇలా ఏదో ఒకటి వుండేది. అత్తగారింట్లో అంతా తీరికే.

పెళ్ళికి ముందు కవితలు, వ్యాసాలు వ్రాసేది. జీవితంలో ఏదో సాధించాలని పట్టుదల ఉండేది. కానీ పెళ్ళి కావడంతోనే ఒక్కసారి అన్ని ఆశలు అడియాసలయిపోయినట్లుగా ఉంది.

అత్తగారి మాటలు విన్నప్పుడు ఉద్యోగం లేకుండా, బుద్ధి తక్కువగా, పెళ్ళి చేసుకున్నందుకు అత్త మీద తనకే అసహ్యం వేసేది మాధవికి. భర్తతో ఒకసారి చెప్పి చూస్తే "ఆవిడేదో పెద్దావిడ. చాదస్తంతో అన్న మాటలు పట్టించుకుంటావేమిటి" అని తేల్చేసేవాడు.

ఏడాది తిరక్క ముందే పాప, బాబు, కవలలు పుట్టారు. పిల్లల ఆలనా, పాలనలో కొంతకాలం బాగానే గడిచింది. పిల్లలు కాస్త పెద్దవ్వగానే జాబ్ చేద్దామనుకుంది. స్త్రీకి పిల్లలే పెద్ద వీక్‌నెస్. తను జాబ్‌కెళ్తే పిల్లల్ని ఎవరు చూస్తారు. ఇంట్లో వదిలి పెట్టే పరిస్థితి లేదు. ఈ మధ్యనే రెండు మూడు ఆఫీసుల్లో ఇంటర్వ్యూకి వెళ్ళి వచ్చింది. అందులో ఒకదాంట్లో సెలెక్ట్ అయినట్లు ఆర్డర్స్

**కథల పోటీలలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ**

## కథ

**మాధవి చనిపోయినందుకు కనీసం తల్లిదండ్రులు కూడా సానుభూతి చూపలేదు**

వచ్చాయి. భర్త రామకృష్ణకి ఆర్డర్స్ చూపించింది.

"ఏమిటిది?" అన్నాడు రామకృష్ణ మొహం చిట్లిస్తూ.

"నాకు జాబు వచ్చింది" అన్నది మాధవి తల వంచుకుని.

"ఎలా వెళతావు?"

పిల్లలనుంచడానికి మంచి బేబీ కేర్ సెంటర్ దొరికితే పిల్లల్ని అందులో వుంచొచ్చు. లేకపోతే ఇంట్లోనే వుండి పిల్లల్ని చూసుకోవ



డానికి మంచి మనిషిని పెట్టుకుంటే బావుంటుంది.

మరు నిముషంలో మాధవి చెంప ఛెళ్ళు మంది.

"అంటే, నా పిల్లల్ని అనాథలనుకుంటు న్నావా? పిల్లల్ని ఎవరి దగ్గరో వదిలి పెట్టి నువ్వు ఉద్యోగం చేయాల్సినంత అవసరం ఏమొచ్చింది? హాయిగా సంపాదించి పెడుతుంటే తిని కూర్చుని పిల్లల్ని చూసుకోక నీకెందుకింత పొగరు? నీకంతగా ఉద్యోగానికి వెళ్ళాలనుంటే వెళ్ళు, కానీ మళ్ళీ ఈ ఇంటి గడప తొక్కడానికి వీలు లేదు. మైండిట్" అని కాల రుద్రుడిలా గర్జించాడు.

నిశ్చేష్టురాలయిపోయింది మాధవి.

"ఈ ఇంట్లో పిల్లలతో పాటు ఉండాలని వుంటే ఇంకోసారి నువ్వు జాబ్ చేస్తానని అనకూడదు" హెచ్చరిక వినిపించింది.

ఎన్నడూ పిల్లల్ని ఎక్కువగా ముద్దు చేయని వాడు మాధవి పిల్లల్ని తీసికొని వూరి కెళ్తుందేమో అని అనుమానంతో ఆఫీసుకి సెలవు పెట్టి, ఇంట్లోనే వుండి పిల్లలని తల్లి దగ్గరకెళ్ళనీయకుండా, తల్లిని పిల్లల దగ్గరకు రానివ్వకుండా హింసించడం మొదలు పెట్టాడు. రెండు రోజులయ్యే వరకు పిల్లలకు, మాధవికి పిచ్చెక్కినట్టయ్యింది. మాధవి జాబ్ ఆర్డర్స్ చింపివేసిన తరువాత కానీ పిల్లలని మాధవి దగ్గర వదలలేదు రామకృష్ణ.

## కథ

అప్పటి నుండి ఉద్యోగ ప్రయత్నం విరమించుకుంది.

ఆ తరువాత నుండి మాధవిలో మార్పు రావడం మొదలైంది. జీవితమంటే విరక్తి పుట్టసాగింది. ఏ పని మీద ఆసక్తి చూపించక పోవడం, ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ ఉండడం చేసేది. రాను రాను మాధవిలో మానసిక సంఘర్షణ ఎక్కువ కాసాగింది. తను అనుకున్నది జీవితంలో ఏది సాధించలేనప్పుడు ఎందుకు బ్రతకాలి అని ఆలోచించసాగింది.

భర్త ఏ ఒక్క విషయంలోనూ సహకారం చూపించలేదు. పెళ్ళయినప్పటి నుండి. పోని విడాకులు ఇచ్చేసి విడిపోదామంటే తన వెనుక ఇద్దరు చెల్లెళ్ళకి పెళ్ళిళ్ళు కావడం కష్టం. ఇలాగే జీవితాంతం మనశ్శాంతి లేని ఇంట్లో వుంటే పిచ్చెక్కడం ఖాయం.

మాధవి రోజురోజుకీ మానసికంగా బలహీనురాలవ్వసాగింది. ఈ మధ్యలోనే మాధవి చనిపోయిన వార్త.

రాకెట్ యుగమని, ఇంకో యుగమని పేర్లు పెట్టుకుని పిల్చుకుంటాం, కానీ ఈ20వ శతాబ్దంలో కూడా, స్త్రీ తను చదువుకుని తన కాళ్ళ మీద తను నిలబడగలిగిన ఈ కాలంలో కూడా తను సమస్యల వలయంలో చిక్కుకున్నప్పుడు చావే శరణ్యం అనుకుంటుంది.

అది హత్యో, ఆత్మహత్యో తెలియకుండానే అంత్యక్రియలు జరిగిపోయాయి. రామకృష్ణ అత్త గారింటిలోనే మకాం పెట్టాడు. జరిగినదాంట్లో తన తప్పేమీ లేదని అంతా మాధవి వెర్రితనమేనని అత్తామామలను నమ్మించి పోలీస్ కేస్ అవ్వకుండా తప్పించుకోగలిగాడు.

రోజులు గడుస్తున్న కొద్దీ మాధవిని మర్చిపోసాగారు అందరూ. పిల్లలు కొన్నాళ్ళు బెంగ పెట్టుకున్నా అమ్మమ్మ, ఇద్దరు చిన్నమ్మల దగ్గిర చేరువయి మెల్లిగా తేరుకోసాగారు.

మాధవికి ఇద్దరు చెల్లెళ్ళు, సుమిత్ర, లలిత. సుమిత్ర ఇంటర్ అవగానే టీచర్ ట్రైనింగ్ చేసి టీచర్‌గా జాబ్ చేస్తుంది. లలిత టెన్త్ చదువుతుంది. మాధవి తండ్రి పరంధామయ్య ఇద్దరు ఆడపిల్లల పెళ్ళిళ్ళకి కట్నాలు సర్దలేక అవస్థ పడుతున్నారు. అమ్మలక్కలు తల్లి సుభద్రమ్మకి ఒక సలహా ఇచ్చారు. ఆవిడ భర్తకి చెప్పింది. ఆ ఆలోచన పరంధామయ్య గారికి కూడా నచ్చింది. నచ్చిందే తడవుగా అల్లుడికి చెప్పారు.

"మాధవిని నేను మరిచి పోలేక పోతున్నాను మామగారు. అయినా పిల్లల ఆలనా పాలనా ప్రేమగా చూసుకునే మనిషి ఉంటే బావుంటుందనిపిస్తుంది. మీకు సుమిత్రని అడిగి తనకు ఇష్టమయితే మీ ఇష్ట ప్రకారమే కానివ్వండి" చెప్పాడు రామకృష్ణ.

సుభద్రమ్మ సుమిత్ర స్కూల్ నుండి రాగానే టిఫిన్, కాఫీ ఇచ్చిన తరువాత కూతురి దగ్గిరే తారట్లాడసాగింది.

"ఏంటమ్మా, ఏదైనా మాట్లాడాలా?" అడిగింది సుమిత్ర జడ విప్పుకుంటూ.

"ఏం లేదమ్మా? నేను జడ వేయనా?" అంటూ వచ్చి కూతురి దగ్గర కూర్చుని మెల్లిగా చిక్కులు తీయసాగింది.

"అమ్మడు... నేనొక మాటడుగుతాను. చెబుతావా?"

"ఏమిటమ్మా?"

"బావ గురించి నీ అభిప్రాయమేమిటమ్మా?"

"ఏమో? ఎలాంటి వాడో? అయినా అక్క పోయిన తరువాత అతన్ని తెచ్చి మన ఇంట్లో పెట్టుకోవడం నాకేం నచ్చలేదు. అసలు అక్క మరణానికి కారణాలేమిటో తెలియకుండా మనింటికి ఎందుకు తీసుకు వచ్చారు?"

"బాగానే వుండే, ఇద్దరు పిల్లల్నేసుకుని అతను కుమిలిపోతుంటే వదిలి పెట్టి రాగలమా? అయినా దానికి వెర్రెక్కి చనిపోతే ఇతనిది తప్పెలా అవుతుంది. మొదట్నుండి వెధవ పట్టుదల మనిషి అది, హాయిగా సంపాదించి పెడుతుంటే తిని సుఖపడక అంత కష్టకాలమే మొచ్చింది చావడానికి?" అంటూనే

● ● ●

**అది హత్యో, ఆత్మహత్యో తెలియకుండానే అంత్యక్రియలు జరిగిపోయాయి**

● ● ●



### నేనెప్పుడూ ప్రేమలో పడలేదు

"ఆడపిల్లల్ని ఫూల్ చేసే పెళ్ళయిన మగాళ్ళను చాలా మందిని చూశాను. కనుక వాళ్ళతో ఎలా ఉండాలో నాకు బాగా తెల్సు. నేను పెళ్ళయిన వాళ్ళు కానీ, పెళ్ళి కాని వాళ్ళతో కానీ ప్రేమలో పడలేదు. నాకు తెలుసున్నంతవరకూ పెళ్ళయిన మగాళ్ళు ఉత్సాహ పరచినంతగా, అమ్మాయిల్ని పెళ్ళికాని వాళ్ళు ఉత్సాహపరచలేరు. అందుకే అమ్మాయిలు వాళ్ళ మాటలకి లొంగి పోతారు. ఇది పరిశ్రమలో మరీ ఎక్కువగా వుంది. నేను మాత్రం పెళ్ళయిన వాడి ప్రేమలోపడనంటే పడను."



### మగాళ్ళు మహారాజులు

"మగాళ్ళంటే మహారాజులు క్రింద లెక్క. పెళ్ళయిన మగాళ్ళు ఇంకా గొప్ప వాళ్ళకు ప్రేమన్నది చాలా 'ఫ్రీ'. అందుకే వారు దానిని అందరికీ పంచిపెడుతుంటారు. వారికున్న అనుభవం వలన, పరిపక్వత వలన ఎవరినైనా పడలగొట్ట గలరు. అటువంటి బంధాలలో నేను ఇరుక్కోను. ఎందుకంటే 'చార్ దిన్‌కి చాందినీ, ఫిర్ అంధేరి రాత్' అంటే నాకు భయం. ఖచ్చితంగా అటువంటి బంధాలు చీకటినే మిగులుస్తాయి".

## స్త్రీ కి పిల్లలే పెద్ద వీక్‌నెస్. తను జాబ్‌కి వెళ్తే పిల్లల్ని ఎవరు చూస్తారు...

పెద్ద కూతురు గుర్తొచ్చి దుఃఖం పొంగుకొచ్చింది సుభద్రమ్మకి.

"ఊరుకోమ్మా... ఊరుకో... ఇప్పుడేమన్నానని? మనం ఇప్పుడెన్ని అనుకున్నా పోయిన అక్క తిరిగి వస్తుందా? ఆ పసివాళ్ళని చూస్తేనే జాలేస్తుంది?" అంది సుమిత్ర కళ్ళు తుడుచుకుంటూ.

సుభద్రమ్మ వెంటనే అందుకుంది. "అందుకనే ఆ పసివాళ్ళ అనాధలయిపోకుండా ఉండాలంటే ఒకటే మార్గం వుంది."

"అనాధలవ్వడమేమిటి. నిక్షేపంగా తండ్రి బ్రతికుంటే?" అంది ఆశ్చర్యంగా సుమిత్ర.

"తండ్రి లేక కాదు, ఆయిన ప్రొద్దున ఆఫీసుకెళ్తాడు మళ్ళీ రాత్రికి గానీ రాడు. వాళ్ళ ఆలనా పాలనా చూసుకోవడానికి మనిషి కావద్దూ. అందుకని..." అంటూ నసగ సాగింది సుభద్రమ్మ.

"అందుకనీ?" అనుమానంగా అడిగింగి సుమిత్ర.

"నిన్ను బావకిచ్చి పెళ్ళి చేస్తే పిల్లలకి తల్లి లేని లోటు తీరుతుంది అని నాన్న, నేను అనుకుంటున్నాం."

"ఏమిటీ?" అర్థం గానట్లు అరిచింది సుమిత్ర.

ఉలిక్కిపడింది సుభద్రమ్మ.

"మళ్ళీ అను ఆ మాట. మీరేనా, నా కన్న తల్లిదండ్రులేనా ఇలా అలోచిస్తుంది. నిజంగా మీరు ఇలా ఆలోచించారా?" అని ఆవేశంగా సుభద్రమ్మని ఊపేస్తూ అడగసాగింది.

"నీకు నోరెలా వచ్చింది అడగడానికి? నువ్వు తల్లివేనా? ఒక కూతురిని అన్యాయంగా పొట్టన పెట్టుకున్న కిరాతకుడికా నన్నిచ్చి చేస్తారు? అవును మీరు నగటు మధ్యతరగతి తల్లిదండ్రులు కదా... ఇంతకన్నా ఎక్కువగా ఆలోచించలేరు. నన్నతనికిచ్చి చేస్తే మీకు ఒక కూతురికివ్వాల్సిన కట్నం బాధ తప్పుతుంది. అంతేకానీ పాతిక సంవత్సరాల కూతురు చనిపోయింది. అది పోవడానికి కారణాలేమిటి? ఈ వెధవెలాంటి వాడు? అని ఒక్కసారి కూడా ఆలోచించలేదు. అతను చెప్పింది వేదంలా నమ్మారు. ఇప్పుడు అతనికి కట్టబెడ్తారా? నిజంగా మీరు తల్లిదండ్రులేనా? కేవలం నాకు పెళ్ళి కావాలి ఆ ఫూల్ కిస్తారా? నాకు పెళ్ళి కావాలి, నాకు మొగుడు కావాలి అని మీతో నేను మొరబెట్టుకున్నానా? పెళ్ళికోసం నేనంత వెంపర్లాడుతున్నానా? చెప్పు" అని కఠినంగా అడిగింది సుమిత్ర.

కూతురి మాటలు అల్లుడు ఎక్కడ వింటాడోనని హడలిపోతున్న సుభద్రమ్మను మెల్లిగా "పెళ్ళీడు వచ్చిన పిల్లలందరూ మాకు పెళ్ళిళ్ళు చేయండి అని అడుగుతున్నారా? ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులో జరపాల్సిన బాధ్యత తల్లిదండ్రులకి లేదా?" అని అడిగింది.

"అలాగని ఏ వెధవకో ఇచ్చి నన్ను వదిలించుకుంటావా?"

పరంధామయ్య కూతురి అరుపులకి రూములో నుండి బయటికి వచ్చారు. "ఎవరికో ఇచ్చి చేయడమేమిటి. మంచివాడు యోగ్యుడు, అన్ని విధాలా తగినవాడికే ఇచ్చి చేస్తామంటున్నాం."

సుమిత్రకి వెర్రెక్కినట్లయ్యింది. "యోగ్యుడా? అన్ని విధాలా తగినవాడా? నా అక్క చావుకి కారణమయిన వాడిని నేను చచ్చినా చేసుకోను. మీరు బలవంతపెడితే లొంగడానికి నేనేం పిరికిదాన్ని కాను. నా బ్రతుకు నేను బ్రతగ్గలను. నా కిష్టమయిన వాడ్ని నేను పెళ్ళి చేసుకోగలను. మీరు మరీ బలవంతపెడితే ఈ నిమిషాన ఇల్లు వదిలిపోతాను. గుర్తుంచుకొండి" అని గర్జించింది.

ఇంకో రూమ్‌లో ఉండి కిటికీ దగ్గిర నక్కి వీళ్ళ మాటలు వింటున్న రామకృష్ణ వీపు మీద చర్నాకోలాతో కొట్టినట్టయ్యింది.

పరంధామయ్య, సుభద్రమ్మ నిశ్చేష్టులయి చూడసాగారు.

ఆత్మవిశ్వాసంతో, తనదైన వ్యక్తిత్వంతో పోరాటానికి సిద్ధమవుతున్న సుమిత్రని ఆశ్చర్యంతో చూడసాగింది కాలేజీ నుండి తిరిగి వచ్చిన లలిత. ■



### తప్పేముంది!

"ఒకమ్మాయి పెళ్ళయిన మగాణ్ణి ప్రేమిస్తే తప్పేముంది. నువ్వు అతన్ని ప్రేమించాలనుకుంటే ప్రేమించటమే. ఒకసారి ప్రేమ పుట్టాక ఆపుకోలేము కదా! అదేంటో బాగా అందంగా వున్నవాళ్ళంతా పెళ్ళయిపోయినవాళ్ళే. నాకు ఒక పెళ్ళయిన మగాడితో సంబంధముంది. అతను విడాకులు తీసుకొన్న వ్యక్తి కనుక నాకేమీ బాధలేదు. ఏది ఏమైనా ప్రేమ గుడ్డిదని అందరూ గుర్తుంచుకోవాలి".



### హస్తవాసి మారింది

టాప్ డైరక్టర్ రాజ్‌కుమార్ సంతోషి హస్తవాసి మారినట్లుంది. ముట్టుకొన్న ప్రతి చిత్రం మూలపడిపోతోంది. సన్నీడియోల్, మీనాక్షిలతో ప్రారంభించిన 'అజయ్' ప్రారంభంలోనే ఆగిపోయింది. సన్నీ మాధురీల 'దిల్ భీ తేరే హమ్ భీ తేరే' చిత్రం అసలు ప్రారంభం కాలేదు. సన్నీ చిత్రం 'చైనా గేట్' సన్నీ, మీనాక్షి, సల్మాన్‌ఖాన్‌ల చిత్రం 'దిల్ హై హమారా' ముహూర్తం దాటి ముందుకు వెళ్ళలేదు. 'దామిని, అందాజ్ అప్నా అప్నా' చిత్రాలను రెండు సంవత్సరాలనుంచి తీస్తున్నాడు.